ఐలు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

జిల్లా కోశాధికారి పి.వేణుగోపాల్ చౌదరి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

గుంటూరులోని శుభం కన్వెన్షన్ హాల్లో ఈ నెల 12, 13వ తేదీల్లో జరగనున్న ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కమిటీ కోశాధికారి పి.వేణుగోపాల్ చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ తేదీ ఉదయం 10 గంటలకు మద్రాస్ హైకోర్టు న్యాయవాది బట్టు దేవనంద్ మహాసభలను ప్రారంభిస్తారన్నారు. తాడేపల్లిగూడెం న్యాయదులు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.అప్పిరెడ్డి, ఐలు జిల్లా కమిటీ సభ్యులు ఎం.రామారావు, ఎస్ఎన్టి.బాబా, వై.మణికంఠతేజ, బార్ అసోసియేషన్ సభ్యులు డి.కృష్ణ, చక్రధరరావు పాల్గొన్నారు.

ఖరీఫ్ కష్టాలు..!

ఆగస్టు రెండో వారం గడుస్తున్నా పూర్తికాని నాట్లు

ఏలూరు జిల్లాలో ఇంకా 80 వేల ఎకరాల్లో పడని నాట్లు

'పశ్చిమ'లోనూ ఇంకా పూర్తికాని 30 శాతం నాట్లు

వర్షాలు లేక, నీరందక సమస్య తీవ్రతరం

బీటలు వారుతున్న కృష్ణా ఆయకట్టు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఖరీఫ్ సాగు కష్టాలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఆదిలోనే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో నాట్లు కూడా ముందుకు సాగని దుస్థితి నెలకొంది. ఆగస్టు రెండో వారం గడుస్తున్నా ఇప్పటికీ రెండు జిల్లాల్లోనూ దాదాపు లక్షకుపైగా ఎకరాల్లో నాట్లు పూర్తికాని పరిస్థితి నెలకొంది. దీంతో నాట్లు పూర్తయ్యేదెప్పుడో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఏలూరు జిల్లాలోని కృష్ణా ఆయకట్టు రైతులు నీటిఎద్దడి సమస్యతో నలిగిపోతున్న పరిస్థితి నెలకొంది. ఖరీఫ్‌లో పశ్చిమగోదావరి జిల్లాలో 2.17 లక్షల ఎకరాల్లో, ఏలూరు జిల్లాలో 2.30 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టారు. జూన్ ఒకటో తేదీనే కాలువలకు సాగునీరు విడుదల చేసి ముందస్తు ఖరీఫ్‌సాగుకు అధికారులు ప్రణాళికలు రచించారు. పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా కొనసాగుతోంది. తొలుత ఎండల తీవ్రత, తర్వాత ఎడతెరిపిలేని వర్షాలతో ఖరీఫ్‌సాగుకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ప్రస్తుతం గడిచిన వారం రోజులుగా ఎండల తీవ్రత పెరగడంతో సాగునీటి సమస్య రైతులను వెంటాడుతోంది. దీంతో ఖరీఫ్ నాట్లు ముందుకు సాగని పరిస్థితి. ఏలూరు జిల్లాలో ఇంకా 80 వేలకుపైగా ఎకరాల్లో నాట్లు పూర్తికాని పరిస్థితి ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పశ్చిమగోదావరి



దెందులూరులో బీటలు వారిన కృష్ణా ఆయకట్టు వరిసాగు భూములు

జిల్లాలో 2.17 లక్షల ఎకరాల సాగుకుగాను ఇంకా 30 శాతానికిపైగా సాగులో నాట్లు ఇంకా పూర్తి కాలేదు. వర్షాల కోసం రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. ఎండల తీవ్రతకు నాటిన నాట్లు కూడా రేణింపు ఉండటం లేదు. దీంతో రైతులకు ఏం చేయాలో తెలియక తీవ్రంగా నలిగిపోతున్నారు. దెందులూరు నియోజకవర్గంలో సాగునీటి సమస్య తీవ్రతరం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుండుగొలను వద్ద ఏలూరు కాలువపై బ్రిడ్జి నిర్మాణం కారణంగా కాలువకు అడ్డుకట్ట వేసినట్లు చెబుతున్నారు. అందువల్ల దెందులూరు నియోజకవర్గంలో సాగునీటి సమస్యతో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తెలుస్తోంది. వెంటనే అధికారులు సమస్యను పరిష్కరించకపోతే వరిపొలాలు తీవ్రంగా దెబ్బతిననున్నాయి.

బీటలు వారుతున్న కృష్ణా ఆయకట్టు

ఏలూరు జిల్లాలోని కృష్ణా ఆయకట్టు రైతులు సాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్‌లో కృష్ణా ఆయకట్టు పరిధిలో దాదాపు 50 వేల ఎకరాలకుపైగా వరిసాగు రైతులు చేస్తున్నారు. వీరికి నీటిఎద్దడి కారణంగా రబీలో వరిసాగు ఉండదు. ఖరీఫ్ సాగునే ప్రధాన ఆధారం. దాదాపు 80 శాతం వరకూ నాట్లు పూర్తయ్యాయి. నీటిఎద్దడి సమస్య వెంటాడుతుండటంతో పొలాలు బీటలు వారి దెబ్బతింటున్నాయి. దీంతో రైతులకు ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. కృష్ణా నదిలో జలాలు అడుగంటడంతో పట్టిసీమ ద్వారా కృష్ణా ఆయకట్టుకు సాగునీరు పంపిస్తున్నారు. ఆ నీరు కృష్ణా కాలువ ద్వారా పెదపాడు, దెందులూరు నియోజకర్గంలోని కృష్ణా ఆయకట్టుకు చేరాల్సి ఉంది. కృష్ణా కాలువ ఆధునికీకరణ లేకపోవడంతో సాగునీటి సరఫరాకు తీవ్ర ఆటంకాలు ఏర్పడుతున్నట్లు చెబుతున్నారు. సాగునీరు అందక పొలాలు బీటలు తీయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. దీనిపై జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని పంటలను కాపాడాలని రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. నాట్లను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

సున్నా వడ్డీతో మహిళల ఆర్థికాభివృద్ధి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

వైఎస్ఆర్ సున్నా వడ్డీతో నిరుపేద మహిళలు వ్యాపారాలు మరింత అభివృద్ధి చేసుకుని జీవన ప్రమాణాలు మెరుగు పర్చుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం బహిరంగ సభలో వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకాన్ని బటన్ నొక్కి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు ప్రశాంతి, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ వైఎస్ఆర్ సున్నా వడ్డీ ద్వారా మహిళా సాధికారత మరింత మెరుగుపడి, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళలకు ఆర్థిక పురోగతికి దోహదపడుతుందన్నారు. ఆచంట నియోజకవర్గంలో 4317 మంది మహిళలకు రూ.6.05 కోట్లు, భీమవరంలో 4873 మంది మహిళలకు రూ.6.99 కోట్లు, నరసాపురంలో 4491 మందికి రూ.6.90 కోట్లు, పాలకొల్లులో 5801 మందికి రూ.7.78 కోట్లు, తాడేపల్లిగూడెంలో 4844 మందికి రూ.7.34 కోట్లు, తణుకులో 5739 మందికి రూ.8.53 కోట్లు, ఉండిలో 5881 మందికి రూ.8.36 కోట్లు, ఉంగుటూరులో 1241 మందికి రూ.1.76 కోట్లు ఇలా జిల్లా మొత్తంగా 37,187 మందికి రూ.53.71 కోట్లు జమచేసినట్లు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఒ కెసిహెచ్ అప్పారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టరు ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిపిఎంఎలు కె.శ్రీనివాస్, డి.వెంకటేశ్వరరావు, సిఎంఎం సిహెచ్ నానిబాబు పాల్గొన్నారు.

దళితవాడలో పాఠశాలను పునర్నిర్మించండి

కలెక్టర్‌ను కోరిన నాయకులు

ప్రజాశక్తి - ఉండి

తమ గ్రామంలో దళితవాడలో శిథిలావస్థకు చేరిన మండల పరిషత్ పాఠశాలను పునర్నిర్మించాలని దళిత నాయకులు, వాండ్రం గ్రామ సర్పంచి యాడంగి ఏసు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం వాండ్రం గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి దళిత నాయకులు యాడంగి ఏసు ఆధ్వర్యంలో మహిళలు దళితవాడలోని పాఠశాలను పునర్నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచి ఏసు మాట్లాడుతూ దళితవాడలో పాఠశాల శిథిలావస్థకు చేరడంతో ఇటీవల అధికారులు స్లాబ్‌ను తొలగించారని, ఇప్పటికే పాఠశాలను కమ్యూనిటీ భవనంలో నడిపిస్తున్నామని తెలిపారు. నాడు - నేడులో భాగంగా రూ.16 లక్షల నిధులు మంజూరవ్వడంతో వాటితో మరమ్మతులు చేసి స్లాబ్ వేస్తామని ఎంఇఒ బొల్లిపో జ్యోతి ఉపాధ్యాయులను ఒత్తిడి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల పునాధి బలహీనంగా ఉందని స్లాబ్ వేసినప్పటికీ పునాధి బలహీనంగా ఉండడంతో పాఠశాల కూలిపోయే ప్రమాదం ఎక్కువగా ఉందని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాలను పరిశీలించి మాట్లాడారు. సమస్యను విద్యాశాఖ కమిషన్ దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లామని, పాఠశాల నిర్మాణానికి అవసరమైన మరో రూ.13 లక్షల నిధులు కేటాయించేందుకు విద్యాశాఖ కమిషన్ సిద్ధంగా ఉందని, త్వరలోనే పాఠశాల పునర్నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు స్థానికులు, నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

చర్మకారుల అభివృద్ధికి ప్రణాళిక తయారుచేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి

ప్రజాశక్తి - భీమవరం

చర్మకార వృత్తిదారుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదని, చర్మకారుల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం భీమవరంలో కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబుతో కలిసి చర్మకార వృత్తిదారుల దుకాణాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు పూర్తవుతున్నా దళిత చర్మకారులు నేటికీ వివక్షకు గురవుతున్నారన్నారు. రోడ్డు పక్కన ఎండలో, వర్షంలో చెల్లెలు ప్రమాదకరమైన పరిస్థితుల్లో చెప్పులు కొట్టుకునే వృత్తి చేసుకుంటున్నా చర్మకారులను అధికారులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ పట్టించుకోవడం లేదని విమర్శించారు. భీమవరం పట్టణంలో వృత్తి చేసుకుంటున్న సుమారు 60 మంది చర్మకారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా కనీసం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అధికారులకు దళిత చర్మకారులు కనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధికారులతో ఎస్‌సి కార్పొరేషన్ ఇడి భీమవరం మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేస్తే ఆ సమావేశంలో మున్సిపల్

చర్మకారులతో మాట్లాడుతున్న కెవిపిఎస్ రాష్ట్ర ఆంధ్ర మాల్యాద్రి

కమిషనర్ దళితులను చిన్నచూపు చూస్తూ వారిని బయటికి వెళ్లిపొమ్మని, అపరిశుభ్రమైన ప్రాంతాన్ని దళితులతో శుభ్రం పర్చి ఘోరంగా అవమానించారని గుర్తు చేశారు. నేటికీ మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణపై ఎస్‌సి, ఎస్‌టి కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. దళితులను అవమానించినా ఇంతవరకు కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వారి వృత్తిని మార్పు చేసుకోవడానికి, అధునాతన పనిముట్లను కొనుగోలు చేసుకోవడానికి ప్రతి వృత్తిదారుడికీ కనీసం రూ.లక్ష రుణ సదుపాయం తక్షణం కల్పించాలని డిమాండ్ చేశారు.

స్టడీ సర్కిల్ సెంటర్ ఏర్పాటుకు చర్మ కారుల భూములే కావాలా

లిట్ కాప్ ఆధ్వర్యంలో చర్మకారులు వృత్తి చేసుకోవడానికి పట్టణంలో సుమారు 60 సెంట్ల భూమి ఉందని మాల్యాద్రి తెలిపారు. తరతరాలుగా తాత ముత్తాతల నుంచి ఆ భూమి చర్మకారుల ఆధీనంలోనే ఉందన్నారు. జిల్లా విభజనలో భాగంగా స్టడీ సర్కిల్ పేరుతో భవనాలను నిర్మించడం కోసం ఆ చర్మకారుల భూములను స్వాధీనం చేసుకోవడానికి అధికారులు ప్రయత్నించడం తగదన్నారు. భీమవరంలో వేరేచోట స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని సూచించారు. చర్మకారుల భూముల్లో తక్షణం వారి వృత్తిని అభివృద్ధి చేసుకోవడానికి ట్రెయినింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి చిన్న చిన్న షాపులను నిర్మించి చర్మకారులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చర్మకారులు ఉపయోగించే భూములను వాళ్లకే ఇచ్చేలా శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషనురాజు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట చర్మకార వృత్తిదారుల సంఘం నాయకులు కె.బాలస్వామి, రాజు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెసి రామ సుందర్ రెడ్డి

అధికారులు పోటీపడి పనిచేయాలి : జెసి

ప్రజాశక్తి - భీమవరం

లక్ష్యాలు సాధించడంలో అధికారులు పోటీపడి పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో రీసర్వే, అసైన్డ్ భూములు, సివిల్ సప్లై, కలెక్షన్స్, అడంగల్, సర్వే, ఇళ్ల స్థలాలు, భూసేకరణ, టూరిజం ప్రాజెక్టులు, స్పందన, మీసేవ, వాటర్ టాక్స్ తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతో జిల్లా జాయింటు కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా అంశాల ప్రగతిని సమీక్షిస్తూ, ప్రగతిలో వెనుకబడి ఉన్న మండలాల అధికారులపై జిల్లా జాయింటు కలెక్టరు అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో ప్రగతి చూపాలని జెసి ఆదేశించారు. మండల స్థాయి స్పందన కార్యక్రమంలో అత్యంత బాధ్యతతో ప్రతి ఫిర్యాదుకూ శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరలా స్పందనలో రాకూడదన్నారు. తనకు ఇళ్ల స్థలాల నిమితం ఫిర్యాదులు వస్తున్నాయని, ఇటువంటి ఫిర్యాదులు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని తెలిపారు. ప్రజలు, రైతులు, విద్యార్థులు ఎటువంటి ధ్రువపత్రాలు కోరినా నిర్ణీత సమయంలో వారికి ఆయా ధ్రువపత్రాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకొని ఈనెల 21వ తేదీలోగా నూరుశాతం పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ఆర్‌డిఒ దాసి రాజు, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎన్.సరోజ, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తహశీల్దార్లు, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, పాల్గొన్నారు.

ఓటర్ల సర్వే వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఓటర్ల జాబితా సవరణకు ఇంటింటా సర్వే వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డితో కూలిసి ఓటర్ జాబితా సవరణ, డోర్ టు డోర్ వెరిఫికేషన్‌పై ఇఆర్ఒలు, తహశీల్దార్లు, బిఎల్ఒలతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణకు సంబంధించి డోర్ టు డోర్ వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు తప్పనిసరిగా బిఎల్ఒలు, బిఎల్ఎలను వెంట తీసుకెళ్లాన్నారు. బిఎల్ఎలు వెరిఫికేషన్‌కు రాకుంటే వారికి వాట్సప్ ద్వారా సందేశం పంపాలన్నారు. ఫారం 6, 7, 8పై పూర్తి అవగాహన కలిగిఉండాలని, ప్రతిదానికి తప్పనిసరిగా డాక్యుమెంట్‌ను బిఎల్ఒ దగ్గర పెట్టుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులకు సంబంధించి రెండు శాతం కంటే ఎక్కువ గాని ఉంటే తహశీల్దార్లు ఒకసారి పరిశీలించుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటర్ జాబితాలో నమోదు చేసేందుకు ఫారం 6 ద్వారా చేయించేటపుడు పుట్టిన తేదీకి సంబంధించి సర్టిఫికెట్లను తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, ఆర్‌డిఒ దాసి రాజు, ఇఆర్ఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

డ్వామా పీడీ రాజేశ్వరరావు

ప్రజాశక్తి - ఉండి

జగనన్న కాలనీలో లబ్ధిదారులు నిర్మించే ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని డ్వామా పీడీ రాజేశ్వరరావు కోరారు. శుక్రవారం వాండ్రం గ్రామంలోని లేఅవుట్‌ను డ్వామా పీడీ, జిల్లా హౌసింగ్ ఇన్‌ఛార్జి రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రతి లబ్ధిదారునికీ ప్రభుత్వం అందించే సహాయమే కాకుండా గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ అదనంగా మరో 20 వేల రూపాయలు అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లోని లేఅవుట్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఎఇ రామకృష్ణరాజు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

టిడిపితోనే మహిళా సాధికారత : ఎంఎల్ఎ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మంతెన రామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

టిడిపితోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఎంఎల్ఎ మంతెన రామరాజు అన్నారు. ఆనందపురం, మేకలదిబ్బ గ్రామాల్లో టిడిపి 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రామరాజు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని తరగతుల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. మహిళలకు డ్వాక్రా తీసుకొచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేసిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే యువతకు ఏటా రూ.36 వేలు అందిస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు తోట ఫణిబాబు, వీరవల్లి శ్రీనివాసరావు, ఉద్ధరాజు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర మినీహబ్‌ను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

మత్స్యకారులను ప్రోత్సహించడం అభినందనీయం : కలెక్టర్

ఉండిలో ఫిష్ ఆంధ్ర మినీ హబ్ ప్రారంభం

ప్రజాశక్తి - ఉండి

మత్స్య ఉత్పత్తులైన మేలు రకం చేపలు, రొయ్యలు తదితర జీవరాశుల అమ్మకం ద్వారా మత్స్యకారులను ప్రోత్సహించడం ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. శుక్రవారం కోట్ల ఫంక్షన్ హాల్ సమీపంలోని రామచంద్ర డెయిరీ పార్లర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర మినీ హబ్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తులను ప్రోత్సహించి ఔట్‌లెట్‌లను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 40-60 శాతం సబ్సిడీతో రుణాలను అందిస్తోందన్నారు. డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు మాట్లాడుతూ సుమారు రూ.3 లక్షలతో లబ్ధిదారుడు వి.నాగశివ ప్రసాద్ ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్ర మార్ట్‌ను 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంచి అన్ని రకాల మత్స్య ఉత్పత్తుల ను అమ్మడం ద్వారా మత్స్యకారులకు ఉపాదావకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రణస్థల కనకదుర్గ, జి.సుబ్బారావు, ఎస్.వెంకటాచార్యులు, ఎం.శ్రీనివాస్, జి.ధనుంజయ పాల్గొన్నారు.

ఆకివీడులో భారీ వర్షం

ప్రజాశక్తి - ఆకివీడు

ఆకివీడులో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం పడింది. సుమారు గంటపాటు కుండపోతు కురిసింది. పది రోజులుగా ఎండలు బాగా పెరిగిన నేపథ్యంలో జనం ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షం పడడంతో వాతావరణం చల్లబడింది. దీంతో ప్రజలు ఉపసమనం పొందారు. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. పల్లపు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది.

రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

రూ.2.39 కోట్లతో వారతిప్ప అభివృద్ధి

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

ప్రజాశక్తి - మొగల్తూరు

వారతిప్ప గ్రామాన్ని రూ.2.39 కోట్లతో అభివృద్ధి చేశామని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శుక్రవారం మండలంలో జరిగిన రెండో విడత గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వారతిప్పలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మొదటి విడత గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన రూ.5 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో ఫిల్టర్ బెడ్స్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపిపి స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందుతుందా లేదా అని ఆరా తీశారు. అనంతరం రూ.23 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, ప్రజాప్రతినిధులతో ఆయన సమీక్షించారు. వారతిప్ప గ్రామానికి రూ.2.39 లక్షలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎంసి ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్‌పిటిసి తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి కైలు సుబ్బారావు, ఎంపిటిసి తిరుమాని నాగరాజు వరలక్ష్మి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో పాటల పోటీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని తెలియపరుస్తూ 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో మండలంలోని గూట్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్, కళారంజని వ్యవస్థాపక అధ్యక్షులు జవ్వాది దాశరధి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కళాకారుల పాత్ర ఎంతో ఉందన్నారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు ఎంతోమంది కళాకారులు రాత్రీ పగలు పాటలు, నాటకాలు, హరికథ, బుర్రకథ, జానపద కళారూపాలతో ప్రజల్ని చైతన్య పర్చారన్నారు. ఆనాటి కళాకారులు స్వాతంత్ర ఉద్యమం తర్వాత సినీ రంగం వైపు వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు కామేశ్వరరావు, కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ కొప్పర్తి సుబ్బారావు, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని కె.సత్యవాణి, గ్రామ నాయకులు పాల్గొన్నారు. అనంతరం విజతేలకు బహుమతులు అందజేశారు. సుమారు 50 మంది పాల్గొన్నారు. బహుమతులను మోకా ప్రసాద్ స్మారకార్థం అందజేశారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - అత్తిలి

యుటిఎఫ్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకను మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపిమూర్తి హాజరయ్యారు. ఉద్యమ పతాకాన్ని సీనియర్ కార్యకర్త కె.ధనసూకరాజు ఎగురవేశారు. ఈ సందర్భంగా బి.గోపిమూర్తి మాట్లాడుతూ యుటిఎఫ్ 1974 ఆగస్టు పదో తేదీన ఒక చారిత్రాక అవసరం కోసం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు స్వామి, ప్రధాన కార్యదర్శి అప్పలరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజేష్, కోశాధికారి దుర్గబాబు, జిల్లా కౌన్సిలర్ వెంకట్రావు, మండల కార్యదర్శి పోసియ్య, పలువురు కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బధిర విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శ్రీవిజ్ఞానవేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో వెంకటేశ్వర బధిర పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఆటల పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన ఆర్‌టిసి డిపో మేనేజర్ గిరిధర్‌కుమార్ మాట్లాడుతూ బధిరులు ఆటల పోటీల్లో ముందుంటున్నారంటే వారికి శిక్షణ అందిస్తున్న అధ్యాపకుల కృషి కారణమన్నారు. ప్రిన్సిపల్ కె.తిరుపతిరావు మాట్లాడుతూ ఇటువంటి పోటీల ద్వారా బధిరుల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ బధిర విద్యార్థులకు రోప్ స్కిప్పింగ్, కేరమ్స్, షటిల్, డిస్క్ త్రో, టెన్నికాయిట్, చదరంగం పోటీలను 45 మందికి నిర్వహించామని తెలిపారు. విజేతలకు ఈ నెల 17న నిర్వహించే ముగింపు వేడుకల్లో బహుమతులు అందిస్తామని తెలిపారు.

13న ఎస్‌ఆర్‌కెఆర్‌లో రాష్ట్రస్థాయి పోటీలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 13వ తేదీన భీమవరం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో తొమ్మిదో రాష్ట్రస్థాయి జూనియర్స్ అండర్ 20 బాయ్స్, గర్ల్స్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు, ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిఎస్‌వి.కృష్ణమోహన్ చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల పాలకవర్గం ఉపాధ్యక్షులు సాగిసత్య ప్రతీక్ వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.సత్యనారాయణరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల నుంచి 314 మంది క్రీడాకారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

చిన అమిరం జెడ్‌పి హైస్కూల్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చిన అమిరంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కీర్తిశేషులు సాగి రామకృష్ణంరాజు పేరిట ప్రసాద్ అండ్ కో, ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సంయుక్తంగా సహకారం అందిస్తామని కళాశాల పాలకవర్గ సభ్యులు సాగి సత్య ప్రతీక్ వర్మ తెలిపారు. పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్‌వి.రంగరాజు మాట్లాడుతూ తన తండ్రి పేరిట నిర్మించిన తరగతి గదుల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు మాట్లాడుతూ గత నెల 19వ తేదీన సాగి రామకృష్ణంరాజు 90వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో చిన అమిరం గ్రామం అభివృద్ధికి ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేషన్, ప్రసాద్ అండ్ కో సంస్థలు సంయుక్తంగా కృషి చేయాలని నిర్ణయించారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు.

బిసిలకు రిజర్వేషన్లు ఘనత టిడిపిదే : నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

టిడిపి ఆవిర్భావం తరువాత 1983లో బిసిలకు 34 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్‌టిఆర్‌ది అని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎంఎల్‌ఎ నిమ్మలను ఆయన కార్యాలయంలో బిసి ప్రతినిధులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మల మాట్లాడుతూ 36 సంవత్సరాలుగా 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించిన ఘనత జగన్‌దే అని విమర్శించారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని చినమల్లం గరువుపాలెంలో రైతులకు సేంద్రియ ఎరువులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ వై.నూకరాజు మాట్లాడుతూ వరి సాగులో సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులకు గ్రామ సర్పంచి చిట్టూరి సుబ్రహ్మణ్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నూక రాజు మండల వ్యవసాయ అధికారి స్పందన, జిల్లా కోఆర్డినేటర్ అరుణ చేతుల మీదు గా ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేశారు. ఆదర్శ రైతు రామ్మోహన్‌రావును సన్మానించారు.

17, 18 తేదీల్లో ప్రచారా జాతా : సిపిఐ

ప్రజాశక్తి - ఉండి

తణుకులో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించనున్న ప్రచార జాతాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి భీమారావు పిలుపునిచ్చారు. సిపిఐ కార్యాలయంలో ఉండి ఏరియా కార్యదర్శి వెంకట్రావు అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో భీమారావు పాల్గొని మాట్లాడారు. ఇటీవల మరణించిన ప్రజా గాయకుడు గద్దర్‌కు, మణిపూర్ హింసకాండలో మరణించిన వారికి సంతాపం తెలిపారు.

పలు గ్రామాల్లో 'మహాశక్తి'

ప్రజాశక్తి - పోడూరు

మండలంలోని వద్దిపర్రు, రావిపాడు గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మహాశక్తి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు, నియోజకవర్గ పరిశీలకులు చంద్రమౌళి, మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మల మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు విప్పర్తి శారద, పాలకొల్లు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు ద్రాక్షరపు జ్యోతి, గుబ్బల యశోద, కొండేపూడి వెంకటలక్ష్మి, బాలం వరలక్ష్మి, దొమ్మేటి పార్వతి, వల్లూరి మధురి, యాలంగి మణి, పార్టీ పోడూరు మండల ప్రెసిడెంట్ గొట్టుముక్కల సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

సిద్ధాంతంలో 'వైఎస్ఆర్ కంటి వెలుగు'

పెనుగొండ : మండలంలోని సిద్ధాంతం పంచాయతీలో శుక్రవారం డాక్టర్ వైఎస్ఆర్ కంటి వెలుగులో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ టివి.రాజ్‌కుమార్ పరీక్షలు చేసి కళ్లజోళ్లు, మందులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చింతపల్లి గనిరాజు పాల్గొన్నారు.

'టిడిపితోనే యువత భవిష్యత్తుకు భరోసా'

ఉండి : టిడిపితోనే యువత భవిష్యత్తుకు భరోసా ఉంటుందని ఉండి ఎంఎల్‌ఎ మంతెన రామరాజు అన్నారు. మండలంలోని ఉండి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు పరిశ్రమలు తీసుకురాలేకపోయిందని, యువతకు ఉపాధి దొరక్క పక్క రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి మిని మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు సుజాత, టిడిపి మండల అధ్యక్షులు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

వ్యక్తిపై ఆర్‌టిసి బస్సు డ్రైవర్ దాడి

ప్రజాశక్తి - పెనుమంట్ర

ద్విచక్రవాహనదారుడిని ఆర్‌టిసి బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. దీనిపై ప్రశ్నించిన ద్విచక్రవాహనదారుడిపై ఆర్‌టిసి డ్రైవర్ బస్సులోని రాడ్డుతో దాడి చేశాడు. ద్విచక్రవాహనదారుడు గాయాలపాలైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నరసాపురం నుంచి రాజమండ్రి వెళ్తున్న ఆర్‌టిసి బస్సు మార్టేరు వద్ద కట్ట రామాంజనేయులు అనే వ్యక్తిని ఢీకొట్టింది. దీంతో రామాంజనేయులు ఆర్‌టిసి బస్సు డ్రైవర్ నారాయణను ప్రశ్నించాడు. దీంతో అప్పటికే మద్యం మత్తులో ఉన్న ఆర్‌టిసి డ్రైవర్ నారాయణ బస్సులోని రాడ్డుతో రామాంజనేయులుపై దాడి చేశాడు. గాయాలపాలైన రామాంజనేయులును స్థానికులు 108లో తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్

ప్రజాశక్తి - ఉండి

ప్రతిఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కలెక్టర్ ప్రశాంతి కోరారు. మండలంలోని వాండ్రం గ్రామంలో ఉపాధి హామీ చట్టం ఆధ్వర్యంలో నిర్వహించిన నా మట్టి నాదేశం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రశాంతి మాట్లాడారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకల్లో భాగంగా ప్రతి గ్రామంలోని పంచాయతీల వద్ద అమరవీరుల జ్ఞాపకార్థం శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించినట్లు వారు తెలిపారు. అమర వీరులను, స్వాతంత్ర సమరయోధులను జ్ఞాపకం చేసుకోవడం ఆనందదాయకమన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. గ్రామంలోని జగనన్న కాలనీల్లో నిర్మించే ఇళ్లకు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.20 వేలు ఇస్తానని గ్రామ సర్పంచి దాసరి వెంకటకృష్ణ ఇచ్చిన హామీ మేరకు రూ.వేల చెక్కును లబ్ధిదారునికి కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి మద్ద స్వరూప శ్యామ్, ఎంపిటిసి సభ్యులు పెన్మెత్స రామకృష్ణ ఆంజనేయరాజు, జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జున్, డ్వామా పీడీ రాజేశ్వరరావు, ఎంపిడిఒ అడబాల వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ వీరాస్వామి నాయుడు, మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య, మాజీ సర్పంచి యాడంగి ఏసు, గ్రామ పంచాయతీ కార్యదర్శి జడ్డు వెంకట తాత నాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి ఎస్.చిన్నారావు, గృహ నిర్మాణ శాఖ ఎఇ రామకృష్ణంరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : మండలంలోని సగం చెరువు గ్రామంలో నా దేశం నా భూమి కార్యక్రమం సర్పంచ్ కడలి నాగమణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిడిఒ సంఘాని వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా 75 పండ్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి శీలం సత్యనారాయణ, గుడాల చిననాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పోతురాజు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో...

పెనుమంట్ర : ప్రతిఒక్కరూ బాధ్యతగా ఇంటి వద్ద, పరిసర ప్రాంతాల్లోనూ మొక్కలు నాటాలని జుత్తిగ సర్పంచి తమనంపూడి వీర్రెడ్డి పిలుపునిచ్చారు. నా భూమి - నా దేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డు పరిధిలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మొగల్తూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. మొగల్తూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న అమృత్ సరోవర్ చెరువు వద్ద ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని నా మట్టి -నా దేశం, నేల తల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో 75 మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు తిరుమాని నాగరాజు వరలక్ష్మి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బంధన పూర్ణచంద్రరావు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు అండ్రాజు చెల్లరావు, ఇఒపిఆర్‌డి నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : శశి ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లు నా భూమి నా దేశంలో భాగంగా శుక్రవారం కొండ్రుప్రోలు గ్రామంలో మొక్కలు నాటారు. గ్రామ సచివాలయం వద్ద తొలుత విద్యార్థులు, సచివాలయ సిబ్బంది పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి వై.హరికిషోర్ మాట్లాడారు. తమ గ్రామానికి వచ్చిన శశి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పిఒ సల్మాన్ బాషా, విద్యార్థులు, కొండ్రుప్రోలు గ్రామ పెద్దలు రిటైర్డ్ హెచ్ఎం సనివరపు కృష్ణశాస్త్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ మొహమ్మద్ ఇస్మాయిల్ అభినందించారు.

పాలకొల్లు : పాలకొల్లు జోన్ ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆజాదీ కా అమృత్ ఉత్సవ్ ముగింపు ఉత్సవాల్లో భాగంగా ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాలకు సంబంధించిన సుమారు 35 ప్రయివేట్, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్‌కు చెందిన సుమారు 600 మంది విద్యార్థులకు శుక్రవారం పాలకొల్లులోని నాగరాజుపేట గురుకుల విద్యాలయాలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు పాలకొల్లు ఎంఇఒ గుమ్మళ్ల వీరాస్వామి బహుమతులు అందించారు. పట్టణంలోని డాక్టర్ అబ్దుల్ కలాం పార్క్‌లో నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శేషాద్రి సారథ్యంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఆకివీడు : నా మట్టి -నాదేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ హైమావతి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలరు పాల్గొన్నారు.

సిపిఎం సానుభూతిపరురాలు ముసలమ్మ మృతి

ప్రజాశక్తి - ఆచంట

ముసలమ్మ (ఫైల్‌ఫొటో)

సిపిఎం ఆచంట సీనియర్ నాయకులు తోటపల్లి భూషణం భార్య సిపిఎం సానుభూతిపరురాలు తోటపల్లి ముసలమ్మ (93) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె పెద్ద కుమారుడు తోటపల్లి సత్యనారాయణ ఆచంట మాజీ మండల కమిటీ సభ్యులుగా, సీనియర్ నేతగా సిపిఎం విస్తృతికి విశేష సేవలందిస్తున్నారు. ముసలమ్మ మృతదేహంపై సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కేతా గోపాలన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌విఎస్.శర్మ, సిపిఎం సీనియర్ నాయకులు మన్నె బ్రహ్మయ్య, మండల కమిటీ సభ్యులు వద్దిపర్తి అంజిబాబు, సిర్రా నర్సింహమూర్తి, కుసుమే జయరాజు, మచ్చా సుబ్బారావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వద్దిపర్తి శ్రీను,బ ద్దా ప్రసాద్, పి.మోహనరావు, తలుపూరి బుల్లబ్బాయి, బొర్రా ధర్మారావు, ఇందుకూరి సూర్యనారాయణ రాజు, జిల్లా కార్యదర్శి బి.బలరాం, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ సంతాపం తెలిపారు.

'శ్రీచైతన్య'లో ఘనంగా రెడ్ కలర్ డే

పెనుగొండ : స్థానిక పెనుగొండ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో శుక్రవారం రెడ్ కలర్ డేను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సత్యనారాయణ తెలిపారు. నర్సరీ, ఎల్‌కెజీ, యుకెజీ విద్యార్థులకు రంగులపై అవగాహన కల్పించడం ప్రతి నెలా ఒక కలర్ డే నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలకూ లయన్స్ క్లబ్ సేవలు

జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాల్లో లయన్స్ క్లబ్ సేవలు అందుతున్నాయని జిల్లా గవర్నర్ లయన్ గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు తెలిపారు. స్థానిక తాడేపల్లిగూడెం డైమండ్స్ కార్యాలయంలో క్లబ్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మీట్ టు గ్రీట్ సన్నాహిక కార్యక్రమంలో గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. లయన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తరింపజేయాలన్నారు. నూతన మెంబర్లకు ప్రోత్సాహం అందించాలని, రీజియన్ ఛైర్‌పర్సన్ మదన్ మోహన్ అగర్వాల్, జోన్ ఛైర్ పర్సన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో క్లబ్ పనితీరు బాగుందని చెప్పారు. గవర్నర్‌ని డైమండ్స్ సభ్యులు శాలువాలతో సత్కరించారు. అనంతరం నూతన మెంబర్స్‌కు అంతర్జాతీయ లయన్స్ పిన్స్ ప్రజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పూతినీడి శివరామకృష్ణ, జొన్నల సతీష్ కుమార్, కుందుం వెంకటేశ్వరరావు, తిలక్, లంకలపల్లి మధుబాబు, యర్రా ఆంజనేయస్వామి, మోటూరి వెంకటరత్నం పాల్గొన్నారు.

బయో మెడికల్ వ్యర్థాలు ప్రమాదకరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

బయో-మెడికల్ వ్యర్థాలు మానవులకు, పర్యావరణానికి ప్రమాదకరమని, వీటి నిర్వీర్యంపై అందరూ విస్తృత అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. స్థానిక విష్ణు కాలేజీ ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించిన బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై సుస్థిర అభివృద్ధి సూచికల జిల్లా స్థాయి కమిటీ సమీక్షా సమావేశం, వర్క్‌షాపునకు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ కార్యకలాపాలన్నీ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయని, అటువంటి వాటిలో కొన్ని వ్యర్థాలు ప్రమాదకరమైనవన్నారు. వాటిని సరైన విధానంలో నిర్వీర్యం చేయడం ఎంతో ముఖ్యమన్నారు. బయో మెడికల్ వ్యర్థాల దుష్ఫలితాలపై అన్ని వర్గాల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, సరైన మార్గం ద్వారా నిర్వీర్యం చేయడానికి సూచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి ఎవి.సుబ్బరాజు, పొల్యూషన్ కంట్రోలు బోర్డు ఇఇ కె.వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సిఇఒ కెవిఎస్‌ఆర్ రవికుమార్, సిపిఒ కె.శ్రీనివాసరావు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారి వి.ఆదిశేషు, జిల్లా ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి ఎ.రామస్వామి, డిఎంహెచ్ డి.మహేశ్వరరావు, పురపాలక సంఘం కమిషనర్లు ఎం.శ్యామల, కెటి.సుధాకర్, తాడేపల్లిగూడెం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పి.సూర్యనారాయణ, హెల్త్ సూపర్‌వైజర్లు, హెడ్ నర్సులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల సిబ్బంది పాల్గొన్నారు.

7న ఆర్ఆర్‌డిఎస్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ప్రముఖ గాంధేయ వాది, విద్యాదాత చింతలపాటి సీతారామ చంద్ర వరప్రసాద మూర్తిరాజు భీమవరంలో ఆర్ఆర్ డిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సెప్టెంబర్ 7న కళాశాల ప్రాంగణంలో స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ వికెజె.ప్రసూన తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తొలుత మూర్తి రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఉత్సవాలకు సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయి ముఖ్య సలహాదారుగా, కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులతో నిర్వహణా కమిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ ఎస్.లక్ష్మీకాంతం మాట్లాడుతూ జిల్లాలోనే ప్రతిభ సాధనలో కళాశాల ముందుందని చెప్పారు.

జాతీయ స్థాయి పోటీల్లో ఎస్‌ఆర్‌కెఆర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు, వాటి నిర్మాణాలపై ఆసక్తిని కలిగించేందుకు దేశవ్యాప్తంగా ఫార్ములా ఆఫ్ రోడ్ మినీ బజా ఇండియా (ఎఫ్ఒఎంబిఐ) పేరిట ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇసుని మోటార్ స్పోర్ట్స్ సంస్థ, భోపాల్‌కు చెందిన సాగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో కలిసిసంయుక్తంగా జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో భీమవరం ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి కప్పు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జగపతిరాజు చెప్పారు. శుక్రవారం కళాశాలలో నిర్వహించిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజినీరింగ్ హెడ్ డాక్టర్ పి.రామ్మూర్తిరాజు మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన రెండు, మూడు, నాలుగో సంవత్సరానికి చెందిన 28 మంది విద్యార్థులు ఒక గ్రూపుగా తయారై జీప్ తరహాలో ఉండే ఎటివి వాహనాన్ని రూపొందించారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వివి.మురళీకృష్ణమరాజు, యు.రాజేంద్రవర్మ ఆధ్వర్యంలో విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కళాశాల పాలకవర్గ సభ్యులు సాగి సత్య ప్రతీక్ వర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు మెకానికల్ ఇంజినీరింగ్ అన్ని విభాగాల్లో నైపుణ్యం సంపాదించడమే కాకుండా విద్యార్థులకు కోరు గ్రూపులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

ఆపన్నులకు కొవ్వలి ఫౌండేషన్ చేయూత

మొగల్తూరు : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి కొవ్వలి ఫౌండేషన్ ముందుంటుందని ఆ సంస్థ సభ్యులు అన్నారు. మండలంలోని కెపి పాలెం సౌత్ యాళ్ల వారి మెరకకు చెందిన మల్లిపూడి వెంకటేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వెంకటేశ్వరరావుకు కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆదేశాల మేరకు రూ.10 వేలు ఆర్థిక సాయం కొవ్వలి ఫౌండేషన్ ద్వారా శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కరనాయుడు, యాళ్ల అబ్బులు, యాళ్ల నరసింహరావు, లక్కు శ్రీను, తోట సత్యనారయణ, యాళ్ల కృష్ణ, గన్నాబత్తుల బెనర్జీ, రంగిసెట్టి శివ, మల్లాడి మూర్తి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, రేవు పద్మారావు, గ్రంధి లక్ష్మీనాయుడు, నిమ్మకాయల బాబ్జి, ముత్యం పాల్గొన్నారు.

13న భరతనాట్య ప్రదర్శన

ఆకివీడు : స్థానిక లలిత కళా సాంస్కృతిక సంస్థ శారదా కళా సమితి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం భారీ స్థాయిలో భరతనాట్య ప్రదర్శన ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినట్లు సమితి అధ్యక్షులు డాక్టర్ ఎంవి.సూర్యనారాయణ రాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన కార్యాలయంలో సమితి కార్యవర్గంతో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొత్త కార్యవర్గం ఏర్పాటు అనంతరం మొదటిసారిగా విశాఖపట్నానికి చెందిన ప్రముఖ కళా సంస్థ విశాఖ డాన్స్ అకాడమీ వారి నాట్య కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

చెల్లి బోయిన త్రిమూర్తులు, తండ్రి: కృష్ణారావు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పెనుగొండ ఇంద్రసేంతి నగర్ ఇంటి నుండి బయలుదేరి పెనుగొండ జిరాక్స్ సెంటర్‌కు వెళ్తుండగా నాయొక్క పాస్‌పోర్టు పడిపోయినది. **పాస్‌పోర్టు నంబర్: H8379430** గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

చెల్లి బోయిన త్రిమూర్తులు
తండ్రి: కృష్ణారావు, శాంతి నగర్, పెనుగొండ
పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
సెల్: 94946 18677

పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమ గోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, కేపీ పాలెం సౌత్‌లోని అల్లం వారి మేరకు చెందిన తానేటి రవి చందు, తండ్రి: ఎలీషా అను నేను గ్రామం నుండి నరసాపురం వ్యక్తిగత పనుల నిమిత్తం పాస్‌పోర్టు తీసుకుని వెళ్ళినాను. ఈ క్రమంలో **P5696394 నెంబరు గల నా పాస్‌పోర్ట్ పడిపోయినది.** ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది చిరునామాకు తెలియజేయగలరు.

తానేటి రవి చందు
తండ్రి: ఎలీషా, కేపీ పాలెం సౌత్,
అల్లం వారి మెరక, మొగల్తూరు మండలం,
ప॥గో॥జిల్లా, పిన్: 534281.
సెల్ నెంబర్: 97058 52528

CHANGE OF NAME

I, PILLI DIVYA, W/O. PILLI CHANDRA RAO, D.NO. 5-124, PILLIVARI HARIJANAPETA, SEETHARAMAPURAM (V), NARASAPURAM- (M), W.G.DT. A.P. I HAVE CHANGED MY NAME FROM DAYAM DIVYA (OLD NAME) TO PILLI DIVYA (NEW NAME) HENCE AFTER ALL MY DOCUMENTS AND CORRESPONDENCE WILL BE COUNTINUE WITH MY NEW NAME PILLI DIVYA

CHANGE OF NAME

I Lakshmi Prasanna W/o Garapati Siva Rama Krishna, and residing at H.No.1-35, M.Nagulapalli, Eluru Dt. A.P, Changing my name from Garapati Lakshmi Prasanna (old name) to Tumpati Lakshmi Prasanna(New name) W/O Garapati SivaRama Krishna.Garapati Lakshmi Prasanna and Tumpati Lakshmi Prasanna are one and same person. Henceforth iam being called as Tumpati Lakshmi Prasanna (New name) for all purposes.

PASSPORT CHANGE IN NAME

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI, S/o. Thota Bhaskara Rao, H.No.5-3-68, Mekala Kabela Street, Mente Vari Thota, Bhimavaram, W.G.Dt., Andhra Pradesh, Pin: 534 201. Sir By This Deed Undersigned **THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (New Name)** Previously called **TOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (Old Name)** Sir Father and Wife and Childern Rimitter Issued. Renounce /Retinquish and Abandon the Use of Foremer Name /Sruname of **TOTA MOHAN MURALI VENKATA BRAHMAJI.** Sri Please Change My New Name. **THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI.**

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI
S/o. Thota Bhaskara Rao, H.No.5-3-68,
Mentevari Thota, Bhimavaram,
W.G.Dist, 534 201, A.P.
Cell: 90106 34555

మహారాజశ్రీ 1వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు :: ఏలూరు
E.P.No. 392/2020
A.C.No. 40/2019

Between:
M/s. Shriram Transport Finance Company Limited, Rep. its GPA DVBTS Narayana, Tadepalligudem Branch. ...D.H.R
AND
Ruttala Devi Vijaya Lakshmi and Others ...J.D.R
J.D.R-3: Ruttula Narasimha Rao, S/o. Nageswara Rao, D.No. 3-7-8/3, Nandi Bomma Centre, Galla Peta, Tadepalligudem, W.G.Dt., 534101.

పై నెంబరు గ్రంథములో 3వ జె.డి.ఆర్. అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు /నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్ప వేయుచున్నారు. కావున **ది.21-08-2023 సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను.** లేని ఎడల సదరు గ్రంథము మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.ఎస్.ఎన్.ఆర్.గోపాల్
అడ్వకేట్, ఏలూరు.

IN THE COURT OF THE VIII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 2209 of 2022

Between:
Union Bank of India [A Govt. of India undertaking][Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law)&Authorized Officer, ...Plaintiff
And
Smt.G.Sandhya Kumari, ...Defendant

To
Smt.G.Sandhya Kumari, Wo.G.Suryanarayana,Aged about 35 Years, Occ: Employee,R/o.H.No.6-3-904/9, V.Ramakrishna Nilayam, Somajiguda, Jaffar Ali Bhagh Street, Near HP Gas Agency, Hyderabad 500082.&Clo.J.Venugopal Rao, D.No.24B-6/8A, Vedaraj.Dheator back said, Pathebad, Eluru, A.P-534001.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of asum of Rs.2,26,279-56ps towards utilization of Credit card. The above mentioned Suitis posted for your appearance on 18-08-2023.
In case of your failure to attend before the Court on 18-08-2023 at 10-30 A.M.either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

పెరేడ్‌తో శరీర దృఢత్వం : ఎస్‌పి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్థానిక భీమవరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెరేడ్ గ్రౌండ్‌లో ఆర్మెడ్ రిజర్వ్ (ఎఆర్) పోలీస్ సిబ్బంది, లోకల్, హోంగార్డుల పెరేడ్‌ను శుక్రవారం నిర్వహించారు. తొలుత పోలీస్ సిబ్బంది ఎస్‌పి యు.రవిప్రకాష్‌కి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ఆరోగ్యం, శరీర దృఢత్వం కోసం పెరేడ్ ఎంతో దోహదపడుతుందన్నారు. సిబ్బంది ఎంత దృఢంగా ఉంటే అంత మెరుగైన సేవలు ప్రజలకు అందించగలుగుతామన్నారు. రానున్న ఆగస్టు 15వ తేదీ నాడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కవాతును ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు.

ఓటర్ల పరిశీలనకు సహకరించాలి

ప్రజాశక్తి - ఉండి

ఓటర్లందరూ ఓటర్ వెరిఫికేషన్‌కు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి, ఉండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరావు కోరారు. మండలంలోని వాండ్రం గ్రామంలో నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జడ్డు వెంకట తాత నాయుడు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం.ప్రశాంతి పాల్గొన్నారు.

పిహెచ్‌సి అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - ఉండి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అభివృద్ధి కమిటీ సమావేశం ఛైర్మన్ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం శ్రీహరి నారాయణరాజు మాట్లాడుతూ గత సమావేశంలో నిర్ణయించినట్లు ఆసుపత్రి ఆవరణ బాగు చేయించామని, ఇప్పుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు భాగంలో ఒక ఆర్చ్‌ను ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయించిందని తెలిపారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 1వ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ వారి కోర్టులో
S.T.C.No. 80/2022

బిట్వీన్:
నిమ్మల సురేష్ ...ఫిర్యాది
మరియు
కోటి రమా అనసూయ ...ముద్దాయిలు
ముద్దాయి: కోటి రమా అనసూయ, భర్త: కృష్ణ, వయస్సు 38 సం॥లు, డో.నెం. 5-11, సుబ్బారావుపేట, తాడేపల్లిగూడెం.

పై నెంబరుగల కేసులో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు సమనులు పంపినప్పటికీ మీరు ఉద్దేశ్యపూర్వకంగా సమనులు తీసుకోనందున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా పై నెంబరు కేసు **ది.30-08-2023వ** తేదీ వాయిదా అయి ఉన్నది. కావున మీరు కానీ, మీయొక్క న్యాయవాది గారి ద్వారా గాని సదరు వాయిదా రోజు **ఉదయం గం॥10:30 ని॥ల** లగాయితూ హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానం చేయబడును అని మీకు ఈ పత్రికా ముఖంగా తెలియజేయడమైనది.

వి.ఎస్.రాధాకృష్ణ
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
సెల్: 93469 10904

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏలూరు వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 163/2021

బిట్వీన్:
ఆదారి శ్రీనివాసరావు ...వాది
మరియు
1) పడాల రమేష్ (డైడ్)
2) పడాల సత్యవతి (భార్య)
3) పడాల చందు (కొడుకు)
4) పడాల జాహ్నవి (కుమార్తె) ...ప్రతివాదులు

కోర్టు వారి ఆర్డరు ప్రకారం వాది తరపు దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరుగల దావాలో ఇందలి మొదటి ప్రతివాది నుండి ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం దావా వేసిన దర్మిలా ఇందలి మొదటి ప్రతివాది ది.28-09-2021న కాలం చేసినందున అతని వారసులైన ఇందలి 2 టు 4 వారలైన మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు పంపినా తీసుకొనక కాలయాపన చేస్తున్నందున శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డరు వేసినందున ఇందలి 2 టు 4 ప్రతివాదులు అయిన మీరు **ది. 06-09-2023న ఉదయం గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకోవలయునని లేనిచో మీ పరోక్షమున సదరు దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.**

ఎస్.బ్రహ్మం
అడ్వకేట్, పవర్‌పేట
ఏలూరు, ఏలూరు.
11-8-23. సెల్: 94929 32214

In the Hon'ble Court of the 1st Addl. Junior Civil Judge, Tanuku
I.A. No. 648/2022 in
O.S. No. 770/2022 &
O.S. No. 770/2022

Between:
Petitioner/ Plaintiff:
Arumilli Atchyuta Ramaiah, S/o. Veera Kotaiah, Iragavaram, W.G.Dist., Tanuku JCJC.
మరియు
Respondent/ Defendant:
Banda Nagamani, W/o. Srinivasu, Door No. 5-37, Vinayaka Temple Street, Velpur, Tanuku Mandal, W.G.Dist., Tanuku JCJC.

పిటీషనర్/వాది తరపున వేయించిన ప్రకటన

ఇందుమూలముగా ప్రతివాది/ రెస్పాండెంట్‌కు తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలోను మరియు పిటీషనులోను కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు నోటీసు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున మీరు **ది. 22-08-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, లాయరు ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షములో పిటీషను విచారణ చేసి తీర్మానించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

G.VEERREDDY
Tanuku Advocate for Petitioner
Date:10-8-2023 Cell: 9440607793